

జిల్లా వ్యాప్తంగా రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు

వార్తలు లోపలి పేజీల్లో




మనం
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

సోమవారం | 21 | ఆగష్టు | 2023 | పేజీలు : 7


# బిఆర్ఎస్‌లో అసంతృప్తుల జ్వాలలు

**అధిష్టానానికి తలనొప్పులు..!!**
**కొత్తగూడెం లో గడల 'ప్రత్యేక' శిబిరం !**
**భద్రాచలం లో 'తెల్లం' కు నిరసన !**
**ఇల్లందు లో హరిప్రియ ను వద్దంటున్న అసమ్మతి !**



తెల్లం వెంకట్రావ్‌కు టికెట్ ఇవ్వొద్దంటూ రేగా కాంతారావుకు బిఆర్ఎస్ నేతల వినతి

**భద్రాచలం, ఆగష్టు 20(మనం ఏజెన్సీ ప్రతినిధి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికార బిఆర్ఎస్ పార్టీ లో అసంతృప్తి జ్వాలలు చెలరేగుతున్నాయి. ఇన్నాళ్లు గుంభనంగా ఉన్న 'కారు లోని అసమ్మతి కేడర్' టిక్కెట్ లు కేటాయింపు సందర్భం గా రోడ్డెక్కి తమ నిరసన ను తెలుపుతున్నారు. నియోజకవర్గాల వారీగా గ్రూప్ లు గా విడిపోయి తమ ధిక్కార స్వరాన్ని అధిష్టానానికి వినిపిస్తున్నారు. ఇన్నాళ్లు ఆయా అసెంబ్లీ స్థానాల్లో టిక్కెట్ ఆశించిన నాయకులు ఇపుడు వేరే వారికి టికెట్ అనే ప్రచారం తో లోలోన అసంతృప్తి తో రగులుతున్నారు. తమ అనుచరులను రోడ్ మీదకు పంపి గోల చేపిస్తున్నారు. కొత్తగూడెం, ఇల్లందు, భద్రాచలం నియోజక వర్గాల్లో శని, ఆది వారాలు ఒక్కసారిగా బిఆర్ఎస్ లోని అసమ్మతి, అసంతృప్తులు



కొత్తగూడెంలో గడల ప్రచారం

తీవ్రమయ్యాయి.

**కొత్తగూడెం లో గడల హడావిడి :** కొత్తగూడెం లో టికెట్ ఆశిస్తున్న జీఎస్సార్ ట్రస్ట్ అధినేత, రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాసరావు 'గడప గడప కు గడల' అంటూ హడావిడి గా ఆదివారం తన ప్రచార కార్యక్రమం ను ప్రారంభించారు. గడల కార్యక్రమం మొదటి రోజు జయప్రదంగా సాగిందని ఆయన అభిమానులు ప్రచారం చేస్తున్నారు. 'గడప గడప కు గడల ఇంటింటికి కొడుకులా' అనే నినాదం తో గడల శ్రీనివాసరావు కొత్తగూడెం లో విస్తృతం గా పర్యటిస్తున్నారు. ఇది ఒక రకం గా తన ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించినట్లు గా స్థానికులు భావిస్తున్నారు. ఆయన గత కొన్నాళ్లుగా కొత్తగూడెం అసెంబ్లీ స్థానం లో అధికార పార్టీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు రంగం సిద్దం చేసుకున్నారు. అందులో భాగంగా ట్రస్ట్ ఏర్పాటు చేసి పలు సేవా కార్యక్రమాలు 2లో..

# అనుమతులు గిరిజనులవి... పెత్తనం బినామీ కాంట్రాక్టర్లవి..

**ఇసుక ర్యాంపుల్లో కూలీలుగా సొసైటీ సభ్యులు**
**కోట్లు దండుకుంటుంది బినామీలు**
**సహకరిస్తున్న ఇంటిదొంగలు...!**



**భద్రాచలం, ఆగస్టు 20( మనం న్యూస్):** భద్రాచలం డివిజన్ వ్యాప్తంగా ఇసుక ర్యాంపులు గిరిజన సొసైటీలకు అనుమతులు ఇచ్చిన ప్రభుత్వం. వాటి క్రయ విక్రయాలు బినామీ కాంట్రాక్టర్లకు అప్పగించింది. పేరుకే గిరిజన సొసైటీలు. పెత్తనం మొత్తం బినామీ కాంట్రాక్టర్లది. అమాయక గిరిజనులను అడ్డుపెట్టుకొని భద్రాచలం డివిజన్ వ్యాప్తంగా ఇసుక సొసైటీలు బినామీలు దక్కించుకున్నారు. వాస్తవంగా ఇసుక ర్యాంపు నిర్వహణ గిరిజన సొసైటీ సభ్యులు మాత్రమే నిర్వహించాలి. గోదావరి నదిలోని ఇసుకను ట్రాక్టర్ ద్వారా లోడ్ చేసి ఒకచోట ఇసుక మొత్తాన్ని డంపింగ్ చేసి అక్కడ నుంచి ప్రభుత్వం ఆన్లైన్ వే బిల్లులు ద్వారా విక్రయాలు జరపాలసి ఉంది. ఇసుక ఆన్లైన్లో నమోదు చేసుకొని ఇసుక ర్యాంపు వద్ద మోతాదుకి మించి లోడింగ్ చేసి మహానగరాలకు తరలించి అక్రమార్గంలో సంపాదిస్తున్నారు. ఈ తతంగం అంత టీయండీసీ,సొసైటీ సభ్యుల పర్యవేక్షణలోనే జరగాలి. పేరుకే టియండిసి రాంపుల్ వద్ద క్రింది స్థాయి సిబ్బందిని నియమించి, ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకుండా ఉండటం వలన, బినామీ కాంట్రాక్టర్లు 2లో..

# నేడు మద్యం షాపులకు లాటరీ

**జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేంద్ర రెడ్డి**

**ఖమ్మం, ఆగస్టు 20(మనం బ్యూరో) :** నేడు జిల్లాలో మద్యం షాపుల లాటరీ చేపట్టబడునని జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేంద్ర రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 122 మద్యం షాపులకు గాను ఈ నెల 4 నుండి 18 వరకు దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 7207 దరఖాస్తులు అందినట్లు పేర్కొన్నారు. సోమవారం ఉదయం 10.00 గంటలకు సీక్వెల్ రిసార్ట్స్ (లేక్ వ్యూ ఫంక్షన్ హాల్), లకారం రిక్రియేషన్ జోన్, ఖమ్మం నందు లక్కీ లాటరీ డ్రా చేపట్టబడుతుందని తెలిపారు. దరఖాస్తుదారులు, దరఖాస్తుదారునిచే ఆథరైజ్ చేయబడిన వ్యక్తిని మాత్రమే డ్రా కి అనుమతిస్తామని అన్నారు. దరఖాస్తుదారులు, దరఖాస్తుదారుచే ఆథరైజ్ చేయబడ్డ వారు ఉదయం 10.00 గంటలకు సీక్వెల్ రిసార్ట్స్ లో చేపట్టే లక్కీ డ్రాకు హాజరుకావాలని ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# టియుడబ్ల్యూజె ఐజెయులో భారీ చేరికలు

## ఖదీర్, సాగర్, కెవి. నాగేందర్ రెడ్డి,అంజయ్య సహా పలువురి చేరిక

## జర్నలిస్టుల సంక్షేమం హక్కుల సాధనే లక్ష్యం : విరహత్ అలీ



**ఖమ్మం, ఆగష్టు 20(మనం న్యూస్)** : ఖమ్మం జిల్లాకు చెందిన టీజేఎఫ్, వివిధ సంఘాల నుంచి టీయూడబ్ల్యూజే(ఐజేయు) లో భారీగా చేరికలు జరిగాయి.. హైదరాబాద్ లోని టియూడబ్ల్యూజె (ఐజెయు) యూనియన్ రాష్ట్ర కార్యాలయంలో ఖమ్మం నుంచి పెద్ద ఎత్తున జర్నలిస్టులు ఐజేయులో చేరగా వారందరిని యూనియన్ రాష్ట్ర కార్యదర్శి విరాహత్ అలీ, రాష్ట్ర నాయకులు సాదరంగా ఆహ్వానించారు. జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల సాధనే లక్ష్యంగా టియుడబ్ల్యూజె (ఐజేయు) పని చేస్తుందని రాష్ట్ర కార్యదర్శి కె. విరహత్ అలీ స్పష్టం చేశారు. ఆరు దశాబ్దాలు పైబడిన ఉద్యమ చరిత్ర కలిగిన ఐజేయు జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ వచ్చిందని ఏనాడు రాజీ ధోరణిని ప్రదర్శించ లేదని అన్నారు. ఆదివారం హైద్రాబాద్ లో జరిగిన కార్యక్రమ లో ఖమ్మం జిల్లాకు చెందిన వివిధ జర్నలిస్టు సంఘాల నుంచి పెద్ద సంఖ్యలో వివిధ మీడియా ప్రతినిధులు టియుడబ్ల్యూజె (ఐజేయు) లో చేరారు. విరహత్ అలీ, కె. సత్యనారాయణ, రాష్ట్రం ఉపాధ్యక్షులు కె. రాంనారాయణ సమక్షంలో వీరంతా యూనియన్ సభ్యత్వాన్ని స్వీకరించారు. సంఘంలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో విరాహత్ అలీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అతి పెద్ద సంఘంగా టియుడబ్ల్యూజె (ఐజేయు) తన ఖ్యాతిని నిలుపుకుంటుందన్నారు. మారిన పరిస్థితులలో జర్నలిస్టుల సమస్యల తీరు కూడా మారిందని నిరంతరం అధ్యయనం చేస్తూ సమస్యల పరిష్కారానికి, హక్కుల సాధనకు ముందుకు సాగుతున్నామన్నారు. స్వ రాష్ట్రంలోనూ ఇండ్ల స్థలాల, హెల్త్ కార్డుల సమస్య పరిష్కారానికి నోచుకోలేదని ఆయన తెలిపారు. మండల స్థాయి నుంచి అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు నివాస స్థలం ఇవ్వాలని అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో చెల్లుబాటు అయ్యేవిధంగా క్యాష్ లెస్ పద్ధతిలో జర్నలిస్టులకు హెల్త్ కార్డులను అందించాలని ఐజెయు డిమాండ్ చేస్తుందన్నారు. ఇందుకు అనుగుణంగా సమస్య తీవ్రతను ప్రభుత్వం దృష్టికి తీసుకు వస్తూనే ఆందోళన కార్యాచరణ కూడా ప్రకటించడం జరిగిందని విరహత్ అలీ తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు రాం నారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఐజయు సంఘానికి ఖమ్మం జిల్లా వెన్నెముఖలా నిలిచిందన్నారు. అనేక ఇబ్బందులను ఎదుర్కొని బలియ శక్తిగా ఎదురులేని సంఘంగా నిలిచిందని ఈ నాడు చేరిన మిత్రులతో సంఘం మరింత బలోపేతమైందన్నారు. తమ పర అభిప్రాయానికి తావివ్వకుండా ఐక్యంగా ముందుకు సాగుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. టియుడబ్ల్యూజె (ఐజెయు) లో చేరిన వారిలో వి6 ప్రతినిధి ఎండి ఖదీర్, దిశ బ్యూరో చీఫ్ దువ్వా సాగర్, ఏపీ24 ప్రతినిధి నాగేంద్రరెడ్డి, వి5 రీజినల్ కో ఆర్డినేటర్ కొమ్మెర వెంకటేశ్వర్లు, విజయం సంపాదకులు పెంద్ర అంజయ్య, జి –తెలుగు బ్యూరో కొత్త యాకేష్, భారత్ టుడే ప్రతినిధి సంతోష్, సీనియర్ రిపోర్టర్ రాంచంద్రమూర్తి, జర్నలిస్ట్ సంపత్ తదితరులు చేరిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దొంతు రమేష్ వైట్ల, విష్ణు దాస్ శ్రీకాంత్, శంకర్ గౌడ్, రాజేష్, టియుడబ్ల్యూజె (ఐజేయు) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు, నేషనల్ కౌన్సిల్ సభ్యులు రవీంద్రశేషు, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావు, జిల్లా అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్, నాయకులు అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లో అసంతృప్తి జ్వాలలు

(మొదటి పేజీ తరువాయి)

, ఆరోగ్య శిబిరాలు, జాబ్ మేళాలు నిర్వహించి ప్రజల్లోకి వెళ్లేందుకు ఒక పథకం ప్రకారం గడల అడుగులు వేస్తున్నారు. సీఎం కేసిఆర్ ఆశీస్సులు తనకే ఉన్నాయని, తాను కొత్తగూడెం లో పోటీ చేసి తీరు తానంటూ పదే పదే తన అనుచరుల వద్ద చెపుతున్నారు. అంతే కాక ప్రస్తుత ఎమ్మెల్యే వనమా పై బహిరంగం గానే విమర్శలు చేశారు. ఆయనకు వయస్సు అయిపోయింది అనీ, ఇక ఆయన్ని ఇంటికి పరిమితం చేయడం మంచిది అంటూ గడల వనమా గురించి వ్యాఖ్యలు చేశారు. తనకు వారసులు లేరని, పూర్తి గా నియోజకవర్గ ప్రజల సేవ లోనే ఉంటానని చెపుతూ పరోక్షం గా గడల వనమా తనయుడు రాఘవ గురించి విమర్శలు చేశారు. తన పర్యటన లో భాగంగా గాయత్రి హాస్పిటల్ లో డాక్టర్ అల్లూరి నాగరాజు వద్దకు వెళ్లి ఆయన పాదాలకు నమస్కరించి గడల శ్రీనివాసరావు దీవెనలు అందుకున్నారు. సిఎస్ మెమోరియల్ ఆసుపత్రిలో వైద్యులను కలిసి వచ్చారు. ఇలా గడపగడపకు తన ప్రచారాన్ని తీసుకెళ్లే ప్రయత్నం చేసారు. ఇటీవల వనమా సీఎం ను కలిశారు. ఆ తర్వాత తన స్పీడ్ పెంచారు. భారీ వాహన ర్యాలీ నిర్వహించి వచ్చే ఎన్నికల్లో టికెట్ తనదే అనే సంకేతాలు ఇచ్చారు. మరో వైపు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కి టికెట్ వస్తుందంటూ ఆయన అభిమానులు ప్రచారం చేస్తున్నారు. 2018 లో బిఆర్ఎస్ నుండి పోటీ చేసిన జలగం వెంకట్రావు నిర్ణయం కోసం పార్టీ లోని అనుచర గణం ఎదురుచూస్తున్నారు.

**ఇల్లందు లో 'హరిప్రియ' అభ్యర్థిత్వం పై తిరుగుబాటు**

ఇల్లందు అసెంబ్లీ నియోజకవర్గం లో ప్రస్తుత ఎమ్మెల్యే బానోతు హరిప్రియ పై స్థానిక బిఆర్ఎస్ నాయకులు కొందరు తిరుగుబాటు చేస్తున్నారు. ఆమె కు టికెట్ ఇవద్దంటూ తమ నిరసన తెలియజేస్తున్నారు. ఇల్లందు మున్సిపాలిటీ చైర్మన్ డి వెంకటేశ్వరరావు, రైతుబందు సమితి జిల్లా కన్వీనర్ పులిగుండ్ల మాధవరావు నాయకత్వం లో పలువురు కార్యకర్తలు ఎమ్మెల్యే పై తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తున్నారు. నియోజకవర్గ వ్యాప్తం గా ఉన్న అసమ్మతి వాదులు సమావేశమై తమ అసమ్మతి నీ మీడియా సాక్షిగా బహిర్గతం చేశారు. ఎమ్మెల్యే భర్త షాడో ఎమ్మెల్యే గా వ్యవహరిస్తూ అవినీతి కి పాల్పడినట్లు ఆరోపించారు. స్వంత పార్టీ నాయకుల పైనే అక్రమకేసులు పెట్టి వేధిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. హరిప్రియ కు టికెట్ ఇస్తే ఓటమి ఖాయమని వారు తెలిపారు. కొత్త వారికి టికెట్ ఇస్తేనే తామంతా సహకరిస్తామని చెపుతూ, హరిప్రియ కు టికెట్ ఇస్తే వ్యతిరేకం గా పనిచేస్తామంటూ అధిష్ఠానానికి పరోక్ష హెచ్చరిక చేశారు

**మున్సిపల్ చైర్మన్ ని బర్తరఫ్ చేయాలి : ఎమ్మెల్యే హరిప్రియ**

ఇల్లందు లో అసమ్మతి గళం విప్పిన నేపథ్యంలో ఎమ్మెల్యే హరిప్రియ హడావిడి గా హైదరాబాద్ పయనమయ్యారు. 20 మంది మున్సిపల్ కౌన్సిలర్లు ను వెంట పెట్టుకుని మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వరరావు ను బర్తరఫ్ చేయాలని ఎమ్మెల్యే డిమాండ్ చేస్తున్నారు. బహిరంగం గా తన పై ఆరోపణలు చేసిన వారి పై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధిష్టానాన్ని కోరనున్నారు.

**నిలకడ లేని 'తెల్లం' కు టికెట్ ఇవ్వొద్దు**

రాజకీయం గా నిలకడ లేకుండా పార్టీలు మారిన తెల్లం వెంకట్రావు కు భద్రాచలం టిక్కెట్ యివద్దని పలువురు బిఆర్ఎస్ నాయకులు తమ వ్యతిరేకత ను మీడియా ముందు వ్యక్తం చేశారు. టికెట్ ఆశిస్తున్న బోదెబోయిన బుచ్చయ్య నాయకత్వం లో వారు ఆదివారం పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు నీ కలిసి తెల్లం వ్యతిరేకం గా ఫిర్యాదు చేశారు. వాజేడు, వెంకటాపురం, చర్ల, భద్రాచలం మండల బిఆర్ఎస్ అధ్యక్షులు బుచ్చయ్య తో పాటు ఉన్నారు. తాము పార్టీ లు మారకుండా కష్ట పడి పనిచేస్తున్నామని, తమను కాదని పార్టీ మారిన తెల్లం కి టికెట్ ఎలా ఇస్తారని వారు ప్రశ్నిస్తున్నారు. ఎప్పటి నుండో పార్టీని నమ్ముకుని ఉన్న తనకే టికెట్ ఇవ్వాలని బుచ్చయ్య డిమాండ్ చేస్తున్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**మధిర,ఆగస్ట్20(మనం న్యూస్):** మధిర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా మధిర మండల, పట్టణ కాంగ్రెస్ నాయకులు రాజీవ్ గాంధీ చి త్ర ప టా ని కి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా మధిర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశాన్ని అనేక రంగాల్లో అభివృద్ధి చేసిన ధ్రువతార, ఐటీ రంగానికి పునాదులు వేసిన మార్గదర్శి నిరుపేదలకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడు, యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కును కల్పిస్తూ యువత రాజకీయాల్లో చురుకుగా పాల్గొనేలా చేసిన సంస్కరణ కర్త రాజీవ్ గాంధీ గారు అని అన్నారు.భారతదేశ సాంకేతిక అభివృద్ధి ఆధ్యుడు పరిపాలనలో సంస్కరణలు తెచ్చిన నాయకుడు దేశ సౌభ్రాతృత్వం కాపాడడం కోసం తన ప్రాణాన్ని త్యాగం చేసిన మహనీయులు, నవభారత నిర్మాత భారతరత్న దివంగత ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ ఐటీ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికిన పాలనాధ్యక్షులు భారతరత్న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘనంగా నివాళులర్పిస్తూ, రాజీవ్ గాంధీ ప్రతి పేదవాడి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు.ఈ కార్యక్రమంలోమధిర మున్సిపాలిటీ కౌన్సిలర్ కోన ధని కుమార్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవి కుమార్, కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు,పారుపల్లి విజయకుమార్, బుల్లెద్దు రాజేంద్ర, కోట నాగరాజు, ఆదిమూలం శ్రీనివాసరావు, మోదుగు బాబు, బండారు నరసింహారావు, సిద్ధంశెట్టి సందీప్, సంపంగి సైదులు, కర్నాటి అశోక్ ,నందిపాటి గోపి గద్దల ,విజయ్ గద్దల, దానయ్య ,గడ్డం దయానందరావు, లింగ పోగు శీను, ఎస్ వి వి నాయుడు, చేపల మడుగు శీను, మొదలగు వారు పాల్గొన్నారు.

# నిరుపేద ప్రతిభా విద్యార్థినికి అండగా..

## చేడే శ్రీనివాస్ మిత్ర బృందం

**మధిర,ఆగస్ట్ 20(మనం న్యూస్):** మధిర మండలంలోని ఖమ్మంపాడు గ్రామానికి చెందిన సామినేని లావణ్య, రఘు ఇంజనీరింగ్ కాలేజీ, వైజాగ్ నందు ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నది. ఉన్నత చదువులకోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఈ విద్యార్థినికి గత సంవత్సరం ఆర్థిక సహాయం అందించినట్లే ఈ సంవత్సరం కూడా విద్యార్థినికి ఉపాధ్యాయుడు చేడే శ్రీనివాస్ తన మిత్ర బృందం సహకారంతో విద్యాభ్యాసం నిమిత్తం 52 వేల రూపాయలుదాతల కొలగాని వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం వారి కుమారుడు కొలగాని జగన్ పదివేల రూపాయలు,వెూరంపూడి శ్రీనివాస్ వారి కుమారుడు ధ్రువ మరియు కుమార్తె విశిష్ట పేరు మీదుగా పదివేల రూపాయలు,పెంటి శ్రీనివాస్ (ఐర్లాండ్) పదివేల రూపాయలు, యంద్రపల్లి చంద్రమౌళి పది వేల రూపాయలు,ఉపాధ్యాయుడు సంక్రాంతి శ్రీనివాస్ ఐదువేల రూపాయలు,చేడే శ్రీనివాస్ మిత్రుడు ఐదు వేల రూపాయలు,చెరుకూరి శ్రీనివాస్ రెండువేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు

# అనుమతులు గిరిజనులవి...

(మొదటి పేజీ తరువాయి)

ఇసుక దందా కొనసాగిస్తున్నారు. అనుమతులు ఉన్న సొసైటీ సభ్యులకు ఇసుక ర్యాంపులో ఎలాంటి పని కల్పించడం లేదు. వారికి రావలసిన డబ్బులు ఎంత వస్తున్నాయి అనేది కూడా సొసైటీ సభ్యులకు తెలియటం లేదు. లావాదేవీలు మొత్తం గిరిజన సొసైటీ సభ్యులు డైరెక్టర్లు చూసుకోవాలి. కానీ ఇక్కడ ఆదివాసి గిరిజన సొసైటీ సభ్యులకు ఎలాంటి లావాదేవీలు జరుగుతున్నాయో తెలియటం లేదు. వారానికి సభ్యులకు కొంత ముట్టజెప్పి బినామీ కాంట్రాక్టర్లు కోట్లు దోచుకుంటున్నారు. ఆన్లైన్లో నమోదు చేసుకున్న మేర ఇసుకను లారీల ద్వారా తరలించాలి. ఒక్కొక్క లారీకి అదనంగా ఇసుక లోడింగ్ చేసి ఎక్కువ రేటుకు పట్టణాల్లో విక్రయిస్తున్నారు. భద్రాచలం డివిజన్ వ్యాప్తంగా ఏ ఒక్క లారీ కూడ వే బ్రిడ్జి కాటా బిల్లులు తీసుకోకుండానే నేరుగా నగరాలకు తరలిస్తున్నారు. రవాణా శాఖ అధికారులు అధికలోడుతో వెళ్తున్న లారీలను తనిఖీ చేయకుండా, బినామీ కాంట్రాక్టర్లకు సహకరిస్తున్నారని ఆదివాసి సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు భద్రాచలం ఇసుక ర్యాంపులలో జరిగే అవినీతిపై దృష్టి పెట్టాలని గిరిజన సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## ఇసుక ర్యాంపులపై జిల్లా కలెక్టర్ విచారణ చేపట్టాలి : పాయం సత్యనారాయణ, ఆదివాసి సంక్షేమ పరిషత్



భద్రాచలం డివిజన్ వ్యాప్తంగా ఉన్న ఇసుక ర్యాంప్ లపై నిర్వహణపై జిల్లా కలెక్టర్ పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి, గిరిజన ఇసుక సొసైటీ సభ్యులను బినామీ కాంట్రాక్టర్లు మోసగిస్తున్న వైనంపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి, ఇసుక ర్యాంప్ నిర్వహణ ఆదివాసి సొసైటీలకే అప్పగించాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ అధ్యక్షులు పాయం సత్యనారాయణ పేర్కొన్నారు.

# భారత ప్రధానుల్లో అత్యంత పిన్న వయస్కుడు రాజీవ్ గాంధీ

## జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్

## జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**ఖమ్మం, ఆగష్టు 20(మనం న్యూస్) :** భారత ప్రధానుల్లో అత్యంత పిన్న వయస్కుడు దివంగత నేత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తెలిపారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ఆదివారం రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వాణిజ్యం, సరఫరా, విదేశీ వ్యవహారాలు, పరిశ్రమలు , కంపెనీ వ్యవహారాలు, శాస్త్ర, సాంకేతిక, అణు విద్యుత్తు, అంతరిక్షం, ఎలక్ట్రానిక్స్, సముద్రాభివృద్ధి, సిబ్బంది, పరిపాలనా సంస్కరణలు, క్రీడలు, యువజన వ్యవహారాలు, సంస్కృతి, పర్యాటకం, పౌర విమానయానం మొదలైన మంత్రిత్వ శాఖల బాధ్యతలను చేపట్టి ఎంతో సమర్థ వంతంగా నిర్వహించారని గుర్తు చేశారు. శాస్త్ర సాంకేతిక రంగంలో ప్రపంచంలోనే దేశాన్ని అగ్రస్థానంలో నిలబెట్టడానికి ఎంతో కృషి చేశారని అన్నారు. వయోజన ఓటు హక్కు కల్పించి ప్రతి ఒక్కరిని ప్రజాస్వామ్యంలో భాగస్వాములు చేశారని కొనియాడారు.ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త రాజీవ్ గాంధీ స్ఫూర్తి తో కలిసి పని చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా కృషి చేయాలని తెలిపారు. నగర కాంగ్రెస్ అధ్యక్షులు, ఖమ్మం నియోజకవర్గ పి సి సి సభ్యులు మహమ్మద్ జావేద్ పిసిసి సభ్యులు రాయల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ...సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలో ప్రపంచం గర్వించే స్థాయిలో దేశాన్ని అగ్రస్థానంలో నిలిపారని అన్నారు. గొప్ప రాజకీయ వారసత్వ నేపథ్యం మరియు దిగ్గజ నేతలతో కూడిన ఉన్నత కుటుంబంలో జన్మించిన రాజీవ్ గాంధీ దేశాన్ని కొత్త దిశగా నడిపించారు. 1984 లో తన తల్లి ఇందిరా గాంధీ మరణానంతరం ఆయన దేశానికి 6 వ ప్రధానిగా సేవలందించారని కొనియాడారు. అనంతరం నగరంలో గల రాజీవ్ గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి,జిల్లా ఐఎన్టియుసి అధ్యక్షులు కొత్తా సీతారాములు,మైనారిటీ జిల్లా అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, మాజీ జెడ్పీటిసి పసుపులేటి దేవేంద్రం, రాష్ట్ర మైనారిటీ నాయకులు బి హెచ్ రబ్బాని,కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వర్లు, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, లకావత్ సైదులు నాయక్, మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరావు, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్, జిల్లా ఓ బి సి సెల్ ఉపాధ్యక్షు గజ్జెల్లి వెంకన్న,జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు కొంటెముక్కల నాగేశ్వరావు,పట్టాభి, నగర మైనారిటీ,ఓ బి సి,సేవాదళ్ అధ్యక్షులు షేక్ అబ్బాస్,బాణాల లక్ష్మణ్,సయ్యద్ గౌస్,నూకారపు వెంకటేశ్వర్లు,భోజడ్ల సత్యనారాయణ,రజి,తవిడబోయిన రవి,జహీర్ భాయ్,బండి నాగేశ్వరావు,రాజీవ్ గాంధీ,బచ్చలకూర నాగరాజు,జెరరిపోతుల అంజనీ కుమార్,యడవల్లి నాగరాజు,గాదర్ బాబు,నల్లమల సత్యాంబాబు,హనుమంతరావు,బండి మాధవరావు,రాకేష్ రియాజ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# రూరల్, కల్లూరు మండలాల్లో పొంగులేటి పర్యటన





**ఖమ్మం, ఆగష్టు 20(మనం న్యూస్):** తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో ఛైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం రూరల్ మండలంలో ఆదివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా రెడ్డిపల్లి గ్రామంలోని అమ్మ ఫంక్షన్ హాల్లో జరిగిన ఓ వివాహ వేడుకకు హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించి, పట్టు వస్త్రాలను కానుకగా అందించారు. ముత్తగూడెం గ్రామంలో ఇటీవల కంటి ఆపరేషన్ చేయించుకున్న సర్పంచ్ గోనె భుజంగ రెడ్డిని పరామర్శించారు. పోలెపల్లి గ్రామంలో ఓ బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయం చేశారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబీ స్వర్ణకుమారి, చరణ్ రెడ్డి, పాలేరు నియోజకవర్గ నాయకులు చావా శివరామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ రూరల్ మండల అధ్యక్షుడు కళ్లెం వెంకట్ రెడ్డి, మద్ది కిశోర్ రెడ్డి, అజ్మీరా అశోక్ నాయక్, సుదగాని ఉపేందర్, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, మెండె వెంకటేష్ యాదవ్, గునిగంటి రమేష్, ఉత్తేజ్, ప్రభాస్, యర్రబోలు శ్రీనివాస్, సురేష్ నాయక్, యువనేత గోపి తదితరులున్నారు.

**కల్లూరు మండలంలో..**

తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో ఛైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కల్లూరు మండలం పెద్దకోరుకొండి గ్రామంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం జరిగిన కార్యక్రమంలో పాపన్న గౌడ్ ఔన్నత్యాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండూరు సుధాకర్, అభిలాష్, యాసా వెంకటేశ్వర్లు, కాటేపల్లి కిరణ్ కుమార్, బండి శ్రీనివాసరావు గౌడ్, సైదులు గౌడ్, బెజవాడ నాగయ్య గౌడ్, యంగల సురేష్, వెంకటరత్నం, మైబు, వైకుంఠం శ్రీనివాసరావు, కమలాకర్ రావు, మద్దినేని లోకేష్, మట్టి గోపాల్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

# స్నేహితుల ఔదార్యం..

## మిత్రుడి కుటుంబానికి 40 వేల ఆర్థిక సహాయం



**ఖమ్మం, ఆగష్టు 20(మనం న్యూస్) :** ఖమ్మం రూరల్ మండలం కామంచికల్ గ్రామానికి చెందిన గుద్దేటి గురుమూర్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న 1998-99 టెన్త్ బ్యాచ్ ఫ్రెండ్స్ బాధిత కుటుంబానికి 40వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని, నిత్యావసర సరుకులను అందజేసి వారి ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పల్లె నరసింహారావు, రామారావు, సైదులు, సత్యం, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటి క్యాంపు కార్యాలయంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**ఖమ్మం, ఆగష్టు 20(మనం న్యూస్) :** తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో ఛైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఆదివారం నిర్వహించారు. క్యాంపు కార్యాలయ ఇంఛార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మహాత్మగాంధీ తరువాత గ్రామస్వరాజ్యం కోసం కృషిచేసిన మహనీయుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. ఆయన ఆశలు, ఆకాంక్షలను నేటితరం రాజకీయ నాయకులు ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మందడపు తిరుమలరావు, చాగంటి రవీంద్ర రెడ్డి, షేక్ ఇమామ్, బోడా శ్రావణ్ కుమార్, మందడపు నాగేశ్వరరావు, చెల్లా రామకృష్ణ రెడ్డి, చింతమళ్ల గురుమూర్తి, దుర్గా, రామ్మూర్తి, శేఖర్, హరీష్, నరసింహారావు, ఆదిత్య, సుజాత, మురళి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో విలేకరికి గాయాలు



**బోనకల్, ఆగష్టు 20(మనం న్యూస్) :** బోనకల్ మండలం చొప్పకట్లపాలెం గ్రామ పంచాయతీకి చెందిన మాగి ముఖేష్ రోడ్డు ప్రమాదంలో గాయాల పాలయ్యారు. ఖమ్మం నుంచి బోనకల్ రహదారి మధ్య ఈ ప్రమాదం జరిగింది. మాగి ముఖేష్ ప్రస్తుతం బోనకల్ మండలం ప్రజా గొంతుక రిపోర్టర్ గా కొనసాగుతున్నారు. ఖమ్మం నుంచి బోనకల్ ప్రయాణించే రహదారి ప్రమదకరంగా గుంతలు గుంతలుగా దర్శనమిస్తుంది. ఈ రహదారిని మరమ్మతులు చేయించే నాధుడే కరువయ్యాడు. సంబంధిత అధికారులు కూడా అంటి ముట్టనట్టు వ్యవహరిస్తున్నారు. ఇలా వదిలేస్తే ఇంకెన్ని ప్రమాదాలు జరుగుతాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీలైన తొందరగా రహదారి మరమ్మతులు పనులు చేపట్టాలని, లేకపోతే ప్రాణాపాయం తప్పదని స్థానికులు వాపోతున్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**మణుగూరు, ఆగస్టు 20 (మనం న్యూస్) :** మణుగూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు పీరినాకి నవీన్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు. రాజీవ్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ముఖ్యఅతిథులుగా టీపీసీసీ సభ్యులు పినపాక నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్.చందా సంతోష్ కుమార్, పినపాక నియోజక వర్గ కో-ఆర్డినేటర్ కాటిబోయిన నాగేశ్వరరావు లు హాజరై మాట్లాడుతూ తన చివరి ఊపిరి ఉన్నంత వరకు దేశం కోసం అవిశ్రాంతంగా శ్రమించిన ధీరుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం సుధాకర్ రెడ్డి,,బీసీసెల్ మండల అధ్యక్షులు కొత్తపల్లి సత్యనారాయణ,నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొర్స ఆనంద్,మాజీ ఎంపీటీసీ ముక్కెర లక్ష్మణ్,ఉపాధ్యక్షులు కలబోయిన మాధరావు, కాంగ్రెస్ మహిళా నాయకురాలు మేదర వాసవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడులు





**అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 20 (మనం న్యూస్):** మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు కాంగ్రెస్ మండల అధ్యక్షులు వనమా గాంధీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ప్రధాన సెంటర్ వనమా కాంప్లెక్స్ నందు కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్స వెంకట్ ఆదివారం ఘనంగా మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రానున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని, నిరుపేదల అన్ని వర్గాలకు, కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు వేముల కోటేశ్వరరావు,ఇనుపనూరి జమలయ్య,షేక్ ఆజీద్,చల్లా రమేష్,ఇనుపనూరి రాంబాబు,కల్లోజీ ధర్మయ్య,రూంజా ముత్యం,పర్స సాంబ,కొత్తగుండ్ల మహేష్,యంగలి శ్రీను,తలారి బజారు,నీలం వెంకటేశ్వర్లు,రాజీవ్ గాంధీ హమాలీ యూనియన్ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం



**భద్రాచలం, ఆగస్టు 20 (మనం న్యూస్) :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి భద్రాచలం శాఖ భద్రాద్రి కొత్తగూడెం వారి ఆధ్వర్యంలో దుమ్ముగూడెం మండలంలోని మారుమూల గిరిజన గ్రామం వైట్ నాగారం గ్రామంలో ఆరోగ్యశిభిరం నిర్వహించినారు. ఇంటివద్దనే వైద్యసేవలు అందించాలని ప్రత్యేకంగా వయోవృద్ధులకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైన్నా రాష్ట్రశాఖ, తెలంగాణ ప్రభుత్వ వయోవృద్ధులు, వికలాంగుల శాఖ వారి సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ప్రియాంక అల, జిల్లా వైద్యశాఖాధికారి డాక్టర్ జె వి.ఎల్ శిరీష నిర్దేశంతో మొబైల్ మెడికల్ కేర్ యూని ద్వారా ఈ కార్యక్రమం నిర్వహించబడింది అని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ ఎల్ కాంతారావు తెలిపారు. ఈ శిబిరంలో 90 మందికి వైద్యపరీక్షలు నిర్వహించగా, అందులో 20 మందికి రక్తపరీక్షలు చేశారు. వారికి కావలసిన మందులను అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్ ఎల్ కాంతారావు,వై. భాను ప్రసాద్, డాక్టర్ ఏఎస్ఆర్ చంద్రప్రసాద్, వి. కామేశ్వరావు, జి. రాజారెడ్డి,వై. సూర్యనారాయణ, ఎంపీడీవో ముత్యాలరావు, సర్పంచ్ కొండయ్య , ఆశావర్కర్ నాగమణి, గ్రామ ప్రజలు, మారుతీ నర్సింగ్ కాలేజీ విద్యార్థులు, రవి తదితరులు పాల్గన్నారు.

## రాజీవ్ గాంధీ విగ్రహానికి ఘననివాళులు



**బూర్గంపహాడ్, ఆగస్టు 20 (మనంన్యూస్) :** బూర్గంపహాడ్ మండల పరిధిలోని నాగినేనిప్రోలు పంచాయతీ లో గల స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహానికి విజయ్ గాంధీ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతిక విప్లవం ద్వారా భారతదేశాన్ని ప్రపంచ దేశాలతో పోటీపడే విధంగా అనేక విప్లవాత్మక రంగాలలో పునాదులువేసిన దివంగత నేత-మాజీ భారత ప్రధాని రాజీవ్ గాంధీ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ మండల మాజీ జెడ్పీటీసీ పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు విజయ్ గాంధీ బూర్గంపహాడ్ టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మందా నాగరాజునియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి బర్ల నాగమణి మాజీ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పూలపెల్లి సుధాకర్ రెడ్డి మండల మహిళా అధ్యక్షురాలు శ్రీమతి భూక్యా సుగుణ యువజన కాంగ్రెస్ నాయకులు హరీష్ యాదవ్ స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీ సోషల్ మీడియాసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ జయంతి



**భద్రాచలం, ఆగస్టు 20( మనం న్యూస్):** భారత దేశ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని స్థానిక కూనవరం రోడ్డులోని రాజీవ్ గాంధీ విగ్రహానికి ఎంఎల్ఏ పొదెం వీరయ్య వీరయ్య పూలమాలల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో పిసిసి ఉపాధ్యక్షులు పొట్ల నాగేశ్వరావు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## హరితహారం పేరుతో రూ.కోట్లు వృధా : సిపిఎం



**బూర్గంపహాడ్ ఆగస్టు,20 (మనంన్యూస్) :** బూర్గంపహాడ్ మండల పరిధిలోని కృష్ణసాగర్ గ్రామం లో గల ఆటవీ ప్రాంతం లో గ్రామపంచాయతీ అధికారుల, సిబ్బందా ఫారెస్ట్ అధికారులా వందల మొక్కలు అడవి లో పారేశారు. మొక్కలు పెంచి పెద్ద చేసే హరితహారం పథకం లో కొన్ని కోట్ల రూపాయలు వృధాగా ఖర్చు పెడుతున్నారని సిపిఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల సొమ్ము రాళ్లపాలు అన్నట్టుగా ఉంది. ఇంటింటికి 5 మొక్కలు చొప్పున ఇవ్వాలని ప్రభుత్వం అధికారులకు ఆదేశాలిస్తే పెంచాల్సిన ఒక ట్రాక్టర్ లోడు మొక్కలని కృష్ణసాగర్ అడివి లో పడేశారు. ఎ పంచాయతీ అనే తెలియకుండా లక్ష్మీపురం, ముసలిమడుగు కృష్ణ సాగర్, ఈ పంచాయతీల పరిధిలో అడివి లో పోసిన మొక్కలు పైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ బూర్గంపహాడ్ తహసీల్దార్ విచారణ జరిపి ఎవరైతే ఇంత దారుణంగా కోట్ల రూపాయలు ప్రజల సొమ్మును వృధా చేసిన వారిపై చర్యలు తీసుకోని సస్పెండ్ చేయాలని సిపిఎం మండల కార్యదర్శి డిమాండు చేశారు.

## రైతు కళ్ళల్లో ఆనందం చూడడమే ప్రభుత్వ లక్ష్యం

### ప్రభుత్వ విప్ రేగా కాంతారావు...

### 18.6 కోట్ల నిర్మించే వట్టి వాగు ప్రాజెక్టుకు శంకుస్థాపన





**కరకగూడెం, ఆగస్టు 20 (మనం న్యూస్):** ఎన్నో ఏళ్ల నిరీక్షణకు తెరపడిన రోజు, కరకగూడెం మండలం గొడుగు బండ గ్రామంలో 18 కోట్ల ఆరు లక్షల రూపాయలతో చేపట్టనున్న వట్టి వాగు ప్రాజెక్టుకు ప్రభుత్వ విప్, ఎంఎల్ఏ రేగా కాంతారావు ఆది వారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రభుత్వ పథకం అందని ఇల్లు లేదు అని ఆయన అన్నారు. రైతులకు 24 గంటల కరెంటు తో పాటు చెరువులు చెక్‌డ్యామ్‌లు నిర్మించి రైతులకు రెండు పంటలకు సాగునీరు అందుతుంది అని ఆయన అన్నారు. వట్టి వాగు ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే 900 ఎకరాలకు సాగునీరు అందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేగా కాళిక, జడ్పిటిసి కొమరం కాంతారావు, ఎంపిటీసీ మునీంద్ర సర్పంచులు, రాధా, నాగమణి, సాంబ, విజయ్, బూర్గంపాడు మార్కెటింగ్ వైస్ చైర్మన్ కొమరం రాంబాబు, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు అక్కిరెడ్డి వెంకటరెడ్డి, నీటిపారుదల శాఖ ఏఈ సక్రు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, యువజన నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి బిఆర్ఎస్ లో బయటపడ్డ వర్గ పోరు

### తెల్లం వెంకట్రావు టికెట్ ఇవ్వద్దని రేగా కాంతరావుకి వినతి



**భద్రాచలం, ఆగస్టు15( మనం న్యూస్):** భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ లో వర్గ పోరు బహిరంగత్వం అయింది. తెల్లం వెంకట్రావు బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి వెళ్ళటం, అక్కడ టిక్కెట్టు రాదని తెలిసి,మళ్ళీ టిఆర్ఎస్ పార్టీలోకి రాష్ట్ర మంత్రి కేటీఆర్ సమక్షంలో హైదరాబాద్ లో గత మూడు రోజుల క్రితం జాయిన్ అయ్యారు. భద్రాచలం అసెంబ్లీ టికెట్ తెల్లం వెంకట్రావ్ కి ఇచ్చే విధంగా టిఆర్ఎస్ రాష్ట్ర అధినాయకత్వం సంసిద్ధం వ్యక్తం చేసిందని, అందుకని పార్టీ మారుతున్నట్టు తెల్లం వెంకట్రావు స్పష్టం చేశారు. ఇలా టిక్కెట్ కోసం పలు పార్టీలు మారే వ్యక్తికి మరల భద్రాచలం బిఆర్ఎస్ పార్టీ టిక్కెటు ఇవ్వద్దని తెల్లం వెంకట్రావు వ్యతిరేకవర్గం ఆదివారం నాడు ప్రభుత్వ విప్ రేఖ కాంతారావుకు వినతి పత్రం సమర్పించారు. మొదట్నుంచి పార్టీ కోసం పనిచేస్తున్న వారిని గుర్తించి అసెంబ్లీ కేటాయించాలని, అందుకు తమంత మద్దతు తెలిపే అభ్యర్థి కి టికెట్ ఇస్తే విజయం సాధించే విధంగా పార్టీ కోసం కృషి చేస్తామని రేగ దృష్టికి నాయకులు తీసుకువెళ్లినట్లు సమాచారం. తెల్లం వెంకట్రావు బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లడంతో భద్రాచలం అసెంబ్లీ టిక్కెట్టు తమకే వస్తుందని బుచ్చయ్య, మానే రామకృష్ణ మరికొందరు ఆశించారు. మళ్లీ తెల్లం టిఆర్ఎస్ గూటికి చేరడంతో వారి ఆశలు అడియాశలు అయ్యాయి. అందుకనే పార్టీలు మారుతున్న వెంకటరాజు టిక్కెట్టు కేటాయించవద్దని పలువురు నాయకులు అధిష్టానం దృష్టికి తీసుకెళుతున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ వెంకట్రావుకి భద్రాచలం అసెంబ్లీ టికెట్ ఇస్తున్నట్లు ఎక్కడ ప్రకటించలేదు. తెల్లం వెంకట్రావు మాత్రం తనకు అధిష్టానం టిక్కెట్ ఇస్తానని హామీ ఇవ్వడంతోనే మరలా బిఆర్ఎస్ పార్టీలోకి జాయిన్ అవుతున్నట్లు తెలిపారు. భద్రాచలం అసెంబ్లీ టిఆర్ఎస్ టికెట్ ఎవరికి కేటాయిస్తారు అనేది ఇంకా ఆ పార్టీలో సందిద్ధం నెలకుని ఉంది.

## పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎంఎల్ఏ మెచ్చా



**దమ్మపేట, ఆగస్టు 20(మనం న్యూస్):** దమ్మపేట మండలంలోని పలు గ్రామాల్లో 25 సీసీ రోడ్లు, ఒక పశువైద్యశాలను ఎంఎల్ఏ మెచ్చా నాగేశ్వరరావు ప్రారంభించారు సీతారాంపురం రాళ్ల బంజర నాగుపల్లి మొదలగు గ్రామాల్లో సిసి రోడ్లు ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా గెలిచినందుకు నియోజకవర్గ అభివృద్ధి చేయాలన్న ఆకాంక్షతో పలు గ్రామాల్లో సిసి రోడ్లు పోసినట్లు ఆయన తెలియజేశారు. అలాగే రానున్న రోజుల్లో మరిన్ని రోడ్లు వస్తాయని ప్రతి గ్రామంలో మట్టి రోడ్లు లేకుండా సిసి రోడ్లు పోపిస్తానని ఆయన అన్నారు అలాగే బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయని వాటిని దృష్టిలో ఉంచుకొని ఓటు వేసి మరొకసారి గెలిపించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు దొడ్డకుల రాజేశ్వరరావు టిఆర్ఎస్ కార్యకర్తలు అభిమానులు పంచాయతీ సర్పంచులు పాల్గొన్నారు

## అందరికీ రుణమాఫీ వర్తిస్తుంది...

### టీఎస్ ఆయిల్ ఫామ్ అడ్వైజర్ కమిటీ బోర్డ్ మెంబర్ రావు జోగేశ్వరరావు



**దమ్మపేట, ఆగష్టు 20(మనం న్యూస్) :** అర్హు లైన రైతులందరికి రుణమాఫీ వర్తిస్తుందని టీఎస్ ఆయిల్ ఫామ్ అడ్వైజర్ కమిటీ బోర్డ్ మెంబర్, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు రావు జోగేశ్వరరావు పేర్కొన్నారు. దమ్మపేటలో ఆదివారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రైతు రుణమాఫి ఇప్పటి వరకు దమ్మపేట సొసైటీలో 271 మంది రైతులకు వర్తించిందన్నారు. రైతులు తీసుకున్న లక్ష రూపాయల రుణం ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టిలో ఉందని, వారికి కూడా మాఫీ వర్తిస్తుందని, రైతులు ఏటువంటి ఆందోళన చెందవద్దని తెలిపారు.

# రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

## పాల్గొన్న జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య



**ఆదివారం, ఆగస్టు 20 (మనం న్యూస్) :** కాంగ్రెస్ ఇల్లందు పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్ అధ్యక్షతన మాజీ ప్రధాని దివంగత నేత రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు. రాజీవ్ చిత్రపటానికి పూలవమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జగదాంబ సెంటర్లోని ఆయన విగ్రహానికి పలువురు నాయకులు దండ వేసి నివాళులర్పించారు. ఆ అనంతరం జెకె సింగరేణి స్కూల్ ముందున్నటువంటి రాజీవ్ గాంధీ విద్యాలయం కి పట్టణ కాంగ్రెస్ మండల కాంగ్రెస్ పరువు సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆయన విగ్రహానికి పూల దండలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్. మండల అధ్యక్షుడు పులి సైదులు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్కినేని సురేందర్, ఇల్లందు పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కోరి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ హరికృష్ణ, సర్పంచ్ దినసరి స్రవంతి, పట్టణ బీసీ సెల్ నాయకులు అవదుర్తి శంకర్, పట్టణ మైనార్టీ నాయకులు ఎండి మసూద్, జీవి భద్రం, ఆర్ జగన్నాథం, నందకిషోర్, ఈశ్వర్ గౌడ్, గొడుగు వేణు, గూడ బాబురావు, వెంకట్ నారాయణ, ఐ ఎన్ టి యు సి నాయకులు ఎండి మహబూబ్, ఎండి ఇమామ్, సైదులు, పంచాయతీ పరిషత్ నియోజకవర్గం నాయకులు ఎండి ఇబ్రహీం, మహిళా కాంగ్రెస్ నాయకులు నిర్మల, వీరు, నందిని, కాంగ్రెస్ పార్టీ నాయకులు బడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, ధనుంజయ్, ఖాయం రమేష్, ఏం కమల్, సోను కోరి, ఐఎన్టీసీ నాయకులు రాములు, ఇంకా ఇతరులు పాల్గొన్నారు..

**కోరం కనకయ్య ఆధ్వర్యంలో..**

ఇల్లందు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే భద్రాది కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ పురం కనకయ్య ఆదివారం ఇల్లందు పట్టణంలోని జగదాంబ సెంటర్ వద్దగల రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలవమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వారివెంట మున్సిపల్ కౌన్సిలర్ పత్తి స్వప్న, సర్పంచులు పాయం స్వాతి, పాయం లలిత, ఎంపీటీసీ పూనెం సురేందర్, నాయకులు మడుగు సాంబమూర్తి,బోళ్ళ సూర్యం,ముక్తి కృష్ణ,సువర్ణపాక సత్యనారాయణ, మధారమ్మ,ఊరుగోండ ధనుంజయ్,ఆముదాల ప్రసాద్,ఈసూబ్,రావూరి సతీష్ ,కుంటా రాజు,అజ్జు, సాల్మన్ బల్లెం, తదితరులు పాల్గొన్నారు..

**ఇల్లందు మండలంలో..**

ఇల్లందు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యర్యంలో చల్ల సముద్రం గ్రామం లో రాజీవ్ గాంధీ విగ్రహనికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులి సైదులు, మండల కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎట్టి హరిక్రిష్ణ, మండల పార్టీ ఉఫాధ్యక్షుడు వల్లాల రాజయ్య,మండల ప్రధాన కార్యదర్శి పూనెం శ్రీ రాములు,చల్ల సముద్రం గ్రామ సర్పంచ్ తాటి చుక్కమ్మ,తిలక్ నగర్ గ్రామ సర్పంచ్ ధనసరి స్రవంతి రాజు,మండల ఎస్ టి ,మైనార్టీ సెల్ అధ్యక్షులు అజ్మీరా రవి,ఫక్రృద్ధిన్,మైనార్టీ సెల్ ఉఫాధ్యక్షులు మోమిన్,నాయకులు అలెం ప్రసాద్,మసబక్కిని రమణ,బుచ్చయ్య,సుర్నపాక రామ క్రిష్ణ,మూతి రాజు,అజ్మీరా విజయ్, నాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు...

# సమగ్ర శిక్ష లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

## –, భద్రాద్రి కొత్తగూడెం కాంట్రాక్టు ఉద్యోగుల జిల్లా ప్రధాన కార్యదర్శి పాడ్య నాగేశ్వరరావు



**దమ్మపేట, ఆగష్టు 20(మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో గత 15 ఏండ్లుగా సమగ్ర శిక్షాలో పనిచేస్తున్న 25 వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, వెంటనే మినిమం టైం స్కేల్ అమలు చేయాలని సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాండ్యా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. అలాగే పాఠశాల విద్యా కమిషనర్ కార్యాలయాన్ని పెద్ద సంఖ్యలో సమగ్ర శిక్షా ఉద్యోగులు ముట్టడి చేసారని, తమ సమస్యలు అధికారులతో చెప్పుకోకుండా పోలీసులతో అరెస్ట్ చేయించి ప్రభుత్వం గోశామహల్ స్టేడియంలో నిర్బంధించిందని తెలిపారు. సమస్యల పరిష్కారం చేయకుండా నిర్బంధాలకు గురి చేయడం అన్యాయమని పాడ్య నాగేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో సమగ్ర శిక్షా ప్రాజెక్టు నందు జిల్లా, మండల, స్కూల్ కాంప్లెక్స్ మరియు పాఠశాల స్థాయిలో క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు, ఐఈఆర్పీలు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఎంఐఎస్ కో ఆర్డినేటర్స్, మేస్సెంజర్లు, పార్ట్ టైం ఇన్స్టక్టర్లు, కేజీబీవి మరియు యుఆర్ఎస్ స్పెషల్ ఆఫీసర్లు, సిఆర్టీలు, పీఈటి, ఎఎన్ఎం, అకౌంటెంట్, కంప్యూటర్ టీచర్లు, ఒకేషనల్ ఇన్స్టక్టర్స్, వంటమనుషులు, వాచ్మెన్లు, అటెండర్లు, కేజీబీవీ టైప్–4 (మోడల్ స్కూల్ హాస్టల్)లలో కేర్ టేకర్ ,ఎఎన్ ఎం, వంట మనుషులు,నైట్ వాచ్ విమెన్ లు, డిపిఓ స్థాయిలో ఎపిఓ, సిస్టమ్ ఎనలిస్ట్, డిఎల్ఎమ్ఎ, డాటా ఎంట్రీ ఆపరేటర్లు, టెక్నికల్ పర్సన్, ఆఫీస్ సబార్డినేటర్స్ గా వివిధ స్థాయిలో పనిచేస్తున్నారని తెలిపారు. ఇతర రాష్ట్ర సమగ్ర శిక్ష ప్రాజెక్టుల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు సుప్రీ కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం( మినిమమ్)టైమ్ స్కేల్ను అమలుచేస్తున్నారని, తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న సమగ్ర శిక్షా, కెజిబివి, యుఆర్ఎస్ కాంట్రాక్టు ఉద్యోగులకు మినిమమ్ టైమ్ స్కేలును అమలు చేసి ఉద్యోగాల క్రమబద్ధీకరణ చేయాలని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్షా, కెజిబివి యుఆర్ఎస్ ను విద్యాశాఖలో విలీనం చేసి కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, సుప్రీకోర్టు తీర్పు ప్రకారం కాంట్రాక్టు ఉద్యోగులందరికి మినిమమ్ టైమ్ స్కేలును (కనీస వేతనం) అమలు చేయాలని, సమగ్ర శిక్షలో పనిచేస్తున్న మహిళా కాంట్రాక్టు ఉద్యోగులకు వేతనంతో కూడిన 180 రోజుల ప్రసూతి సెలవులు ఇవ్వాలని, గ్రూప్ ఇన్సురెన్స్ సౌకర్యం కల్పించాలని, నగదు రహిత వైద్య సదుపాయం కల్పించాలి (హెల్త్ కార్డుల సౌకర్యం కల్పించాలని, విద్యాశాఖలో చేపట్టే ప్రభుత్వ ఉద్యోగ నియామకాలలో వేయిటేజ్ కల్పించాలని, మరణించిన, గాయపడిన కాంట్రాక్టు ఉద్యోగులకు ఎక్స్ గ్రేషియా చెల్లించాలిలని, భవిష్య నిధి (పీఎఫ్) సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు

# ఓ బాతు.. ప్రాణాన్ని తీసింది



**అశ్వారావుపేట టౌన్, ఆగష్టు 20(మనం న్యూస్ ):** ఆదివారం కావడంతో సరదాగా చేపల వేటకు వెళ్లిన ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు చెరువులో మునిగి మృత్యువాత పడిన ఘటన అశ్వారావుపేట మండలం గంగారం చెరువులో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన నారం మంగరాజు(35) స్నేహితులతో కలిసి ఆదివారం చేపలు వేటకు వెళ్లాడు. ఇంతలో ఒక బాతు కనపడడంతో చెరువులోకి దూకి ఈత కొడుతూ దానిని పట్టుకుందామని ప్రయత్నం చేశాడు. మంగరాజు కాళ్ళకి నాచు కాళ్ళకు చుట్టుకోవడంతో చెరువులో మునిగి చనిపోయాడు. మృతుడికి భార్య, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.

# డిప్యూటేషన్ పై వచ్చిన వారిని సొంత స్థానాలకు పంపించాలి

## గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ



**భద్రాచలం, ఆగస్టు 20( మనం న్యూస్):** ఏజెన్సీలో ఆయా ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తూ డిప్యూషన్ పై గిరిజన బి.ఎడ్ కళాశాలలో తిష్ట వేసి ఉన్న ముగ్గురు ఉపాధ్యాయులను వారి సొంత స్థానాలకు తక్షణమే బదిలీ చేసి ఆయా పాఠశాలల విద్యార్థులకు విద్యాబోధన అందించి మెరుగైన ఫలితాలు వచ్చే విధంగా కృషి చేయాలని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ పేర్కొన్నారు. సుందరయ్య నగర్ కాలనీలో కాకా సురేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీ.ఎడ్ విద్యార్థులకు పీజీ పాఠాలు బోధించాలంటే డైరెక్ట్ నియామక ప్రక్రియ ద్వారా ఎంపిక చేయాలని, అవగాహన లోపంతో టీచర్లతో ఆశ్రమ పాఠశాలలో ఆరు నుండి ఎనిమిదో తరగతులకు బోధించే వారిని పోస్ట్ గ్రాడ్యుయేట్ స్థాయి పాఠాలు బోధించాలని చెప్పడం విద్యార్థుల సామర్థ్యాలను దెబ్బ తీయడమేనని అన్నారు. బి.ఎడ్ కళాశాలలో ఖాళీగా ఉన్న పోస్టులను నోటిఫికేషన్ విడుదల చేసి గిరిజన నిరుద్యోగుల నుండి కాంట్రాక్ట్ పద్ధతిన ఆదివాసి నిరుద్యోగులతో టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ఆ ముగ్గురు ఉపాధ్యాయుల(లంబాడ) వల్ల మిగతా ఆశ్రమ ఉపాధ్యాయులు(కోయ) ప్రశ్నిస్తూ వుండటం వల్ల కొన్ని తీవ్ర సమస్యలు తలెత్తుతున్నాయని అందువలన వారిని తక్షణమే బదిలీ చేయాలని లేనిచో ఐటీడీఏ ముందు రిలే నిరాహార దీక్షలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కుర్సం రవి, శ్రీను ఇతర ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు.

# ఎంఎల్ఏపై అసత్య ఆరోపణలు

## ఖండించిన బిఆర్ఎస్ పట్టణ కమిటీ



**ఇల్లందు, ఆగష్టు 20(మనం న్యూస్) :** ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ మీద ఇల్లందు మునిసిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు, పులిగళ్ల మాధవరావు చేసిన తప్పుడు అసత్య ఆరోపణలను బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి ఖండించారు. ఇల్లందులో ఆదివారం ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇల్లందు పట్టణంలో 5 లక్షల రూపాయల దొంగతనం చేసిన చరిత్రను పులిగళ్ల మాధవరావు మరిచిపోయారని తెలిపారు. ఇల్లందు మున్సిపాలిటీలో జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ మీకు పార్టీ టికెట్ ఇచ్చి నిన్న ఒక కౌన్సిలర్ హోదాలో చూడాలని అనుకుంటే అటువంటి ఎమ్మెల్యే కి నమ్మకద్రోహం చేస్తూ ఎమ్మెల్యే మీద తిరుగుబాటు బాగుంట ఎగరేయడం అనేది నీ సిగ్గుమాలిన చర్య అని విమర్శించారు. నిజంగానే ఒక దొంగకు నీతి నిజాయితీ విలువలు అనే ఉండవనే విషయాన్ని నిన్ను చూస్తేనే తేటతెల్లమవుతుందని ఎద్దేవా చేశారు.. ఛైర్మన్ డివి మహిళా కౌన్సిలర్లను వేధించడమే కాకుండా నేడు ఒక గిరిజన మహిళ ఎమ్మెల్యేలను కూడా ఈ విధంగా కించపరుస్తూ నీవు చేసిన ఈ ఆరోపణలు మహిళల పట్ల నీకున్న చులకన భావాన్ని వ్యక్తపరిస్తున్నాయని అన్నారు.. నీవు ఎవరితో చేతులు కలిపి ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ కి టికెట్ ఇవ్వద్దని నాటకానికి తెర లేపావో తెలుసునన్నారు. ఎంఎల్ఏపై అవాకులు, చెవాకులు పేరితే నాలుక చీరేస్తామని హెచ్చరించారు. ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ ని విమర్శించే స్థాయినిది కాదని ఒకసారి నువ్వేంటోనీ బతుకు ఏంటో తెలుసుకోవాలని హెచ్చరించారు.

# నేను సైతం స్వచ్ఛంధ సేవా సంస్థ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వీరయ్య



**భద్రాచలం, ఆగస్టు 20 (మనం న్యూస్ ) :** నేనుసైతం స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయాన్ని భద్రాచలం ఎమ్మెల్యే వీరయ్య ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పది సంవత్సరాలుగా నేను సైతం స్వచ్ఛంద సంస్థ పేరు మీద భద్రాచలం, బంజర్ ( బూర్గంపాడు) దుమ్ముగూడెం మండలాల్లో ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేస్తూ వృద్దులకు, దివ్యాంగులకు ,అనాధలకు ఆసరగా నిలుస్తున్న సంస్థను, సంస్థ సభ్యులను కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాకాల మార్గాప్రసాద్,డాక్టర్. సరోజని, బోగాలశ్రీనివాస రేడ్డి, నేనుసైతం స్థంస్థ అద్యక్షరాలు చి. సావిత్రి, రాజేశ్వరరావు, అజీమ్ , శ్రీనివాసరెడ్డి, పెదరాజు రాజేశ్వరరావు, తిరుమలరావు, రాజాశ్రీనివాసరావు, బండారు శరత్ బాబు, పసుపులేటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు

### పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన రేగా కాంతారావు

### పెద్ద వాగు దాటి బండి పై ప్రయాణం చేసిన ఎంఎల్ఏ



**కరకగూడెం, ఆగస్టు 20(మనం న్యూస్):** కరకగూడెం మండలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పలు గ్రామా పంచాయతీలలో విస్తృతంగా పర్యటించి బీటీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఆర్ అండ్ బి రోడ్డు తాటిగూడెం, గాంధీనగర్ వరకు సుమారు కోటి రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.వెంకటాపురం గ్రామపంచాయతీలో పరిధిలోని పాపాయిగూడెం గ్రామంలో సుమారు 3 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న 2 బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది.పోలకమ్మతోగు నుండి దోమేడ వరకు సుమారు కోటి రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.కరకగూడెం నుండి మెట్ల గూడెం వరకు సుమారు 2 కోట్ల 25 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూ నియోజవర్గంలోని గ్రామాల



అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేగా కాళిక, మండల అధ్యక్షుడు రావల సోమయ్య, సర్పంచ్ ఓకే రామనాథం, పాయం నరసింహారావు, బూర్గంపాడు మార్కెటింగ్ వైస్ చైర్మన్ కొమరం రాంబాబు, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు అక్కిరెడ్డి వెంకటరెడ్డి సీనియర్ నాయకులు మండల ప్రజా ప్రతినిధులు సర్పంచులు ఉప సర్పంచ్లు యువజన నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# స్టేడియంను పరిశీలించిన ఏరియా జిఎం

**ఇల్లందు, ఆగస్టు 20 (మనం న్యూస్):** సింగరేణి ఇల్లందు 24 ఏరియాలోని రన్స్ అండ్ గోల్స్ స్టేడియంను ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు వాకింగ్ ట్రాక్,క్రికెట్ పిచ్,గ్రౌండ్ లైటింగ్,స్టోర్ రూమ్,టాయిలెట్స్,గ్రౌండ్ లెవెల్ పరిశీలించి వాటి మరమ్మత్తు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా క్రికెట్ ప్రాక్టీస్ కోసం ఒక నెట్టును ఏర్పాటు చేయాలని క్రీడాకారులు జిఎం ని కోరారు. దానికి వారు సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో డీజిఎం పర్సనల్ జీవి మోహన్ రావు, ఎస్టేట్ అధికారి మహేష్, ఏరియా వైస్ ప్రెసిడెంట్ రంగనాథ్,ఈఈ సివిల్ వెంకటేశం,జిఎం కార్యాలయం పిట్ కార్యదర్శి యాదగిరి,సీనియర్ అసిస్టెంట్లు మోయిన్ భాష,శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

**ఐ.ఐ.టి లేదా ఐ.ఐ.ఎంలలో అడ్మిషన్ పొందిన ఉద్యోగుల పిల్లలకు ఫీజు రియంబర్స్మెంట్**

ఇల్లందు ఏరియాలో పనిచేస్తున్న ఎన్.సి.డబ్ల్యూ.ఏ ఉద్యోగుల సంక్షేమంలో భాగంగా 2023-2024 విద్యా సంవత్సరానికి గాను భారతదేశంలో ప్రతిష్టాత్మక విద్యాసంస్థలుగా పేరొందిన ఐ.ఐ.టి లేదా ఐ.ఐ.ఎం. లలో ఉద్యోగుల పిల్లలు ఎవరైనా అడ్మిషన్



పొందినచొ వారు ప్రతి సంవత్సరం చెల్లించవలసిన ట్యూషన్ ఫీజును సింగరేణి సంస్థ ఫీజు రియంబర్స్మెంట్ స్కీం ద్వారా రియంబర్స్ చేయాలని యాజమాన్యం నిర్ణయం తీసుకున్నట్లు జీఎం జాన్ ఆనంద్ తెలిపారు. ఇల్లందు సింగరేణి ఏరియా జిఎం కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో జి.యం మాట్లాడుతూ రియంబర్స్మెంట్ ను సంబంధిత కోర్సు ప్రతి విద్యా సంవత్సరానికి చెల్లించడం జరుగుతుందని, ఈ రియంబర్స్మెంట్ ను పొందుటకు సంబంధిత అధికారి ద్వారా దరఖాస్తు చేయడంతో పాటు ఐఐటి లేదా ఐఐఎం లో పొందిన అడ్మిషన్ లెటర్ ట్యూషన్ ఫీజు రసీదును జతపరచాలని తెలియజేశారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ జన్మదిన వేడుకలు

**ఎర్రుపాలెం, ఆగస్టు 20 ( మనం న్యూస్):** ఎర్రుపాలెం కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ ఆఫీస్ నందు రాజీవ్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ముందుగా మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బండారు నరసింహారావు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాణిజ్యం మరియు సరఫరా,విదేశీ వ్యవహారాలు,పరిశ్రమలు మరియు కంపెనీ వ్యవహారాలు, శాస్త్ర, సాంకేతిక, అణు విద్యుత్తు, అంతరిక్షం, ఎలక్ట్రానిక్స్, సముద్రాభివృద్ధి, సిబ్బంది మరియు పరిపాలనా సంస్కరణలు, క్రీడలు, యువజన వ్యవహారాలు, సంస్కృతి, పర్యాటకం మరియు పౌర విమానయానం మొదలైన మంత్రిత్వ శాఖల బాధ్యతలను చేపట్టి ఎంతో సమర్ధ వంతంగా నిర్వహించారని గుర్తు చేశారు. శాస్త్ర సాంకేతిక రంగంలో ప్రపంచంలోనే దేశాన్ని అగ్రస్థానంలో నిలబెట్టడానికి ఎంతో కృషి చేశారని అన్నారు. వయోజన ఓటు హక్కు కల్పించి ప్రతి ఒక్కరిని ప్రజాస్వామ్యంలో భాగస్వాములు చేశారని కొనియాడారు.ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త రాజీవ్ గాంధీ స్ఫూర్తి తో కలిసి పని చేసి



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా కృషి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ ఉపాధ్యక్షులు కడియం శ్రీనివాసరావు,నాయకులు మల్లెల లక్ష్మణరావు,శీలం వెంకటరామిరెడ్డి, దేవరకొండ శ్రీనివాసరావు, బాణావత్ శ్రీనివాస్ రావు, దేవరకొండ రాజీవ్ గాంధీ, గుడేటి బాబురావు,నండ్రు జనార్ధన్,దేవరకొండ అనిల్ కుమార్,బుర్రా వెంకట్ నారాయణ,దేవరకొండ ఏడుకొండలు,గుడెటి నాగేశ్వరరావు, పగిడిపల్లి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి ,షాది ముబారక్ పేదలకు ఆసరా...

### ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

### 13 మంది మహిళలు చెక్కుల పంపిణీ..



**కరకగూడెం, ఆగస్టు 20 (మనం న్యూస్):** కరకగూడెం మండలం కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం డిప్యూటీ తాసిల్దార్ సంధ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను 13 మంది లబ్ధిదారులకు ప్రభుత్వ విప్, ఎంఎల్ఏ రేగా కాంతారావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.పేదింటి ఆడబిడ్డల పెండ్లిలకు కల్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకాలు ఆసరాగా నిలుస్తుందఅన్నారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన ఇలాంటి పథకాలు గతంలో ఏ ప్రభుత్వం కూడా అమలు చేయలేదని అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో అన్ని వర్గాల వారికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేగా కాళిక,డిప్యూటీ తాసిల్దార్ సంధ్య స్థానిక సర్పంచ్ ఊకే రామనాథం, ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నా కు తరలి రావాలి

### తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం పిలుపు



**మధిర,ఆగస్ట్20(మనం న్యూస్):** రైతుల రుణమాఫీ, పంటల బీమా పథకం ధరణి సమస్యలు నేషనల్ హైవే లో భూమిని కోల్పోయిన వారికి నష్టపరిహారం పెంపు తదితరహితంగా సమస్యలు పరిష్కారానికి సిపిఐ అనుబంధ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఏఐకేఎస్ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో సోమవారం జరగబోయే ఖమ్మం కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మధిర మున్సిపాలిటీ మడుపల్లి గ్రామంలో ప్రచారంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మధిర మండల అధ్యక్షులు పంగ శేషగిరిరావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2018 ఎన్నికల సమయంలో లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తామని ప్రకటించి ఐదు సంవత్సరాలైనా అమలు చేయలేదు. మళ్ళీ ఎన్నికలు సమీపించేసరికి సెప్టెంబర్ 15 నాటికి రద్దు చేస్తామని ప్రకటించింది రుణమాఫీ చేస్తుందో లేదో అని అనుమానం తలెత్తుతున్నాయి రాష్ట్రంలో ఎటువంటి పంటల బీమా పథకం కూడా అమలు కావడం లేదని అధిక వర్షాలు అనావృష్టి వైరస్ తదితర కారణాలతో రైతాంగం పంటలను కూలిపోతున్న పంటలకు ఎటువంటి బీమా పథకం మంజూరు చేయటం లేదని జాతీయ రహదారులకు భూములు కోల్పోతున్న రైతాంగానికి సరైన నష్టపరిహారం ఇవ్వాలని బలవంతపు భూసేకరణ నిలిపివేయాలని పంటలకు కనీస మద్దతు ధర గ్యారెంటీ చట్టాన్ని తీసుకురావాలని అన్నారు సోమవారం జరిగే ఖమ్మం కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాకు రైతాంగం పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిరి వేరు దశరథయ్య, మల్లవరపు గోపి, తుర్లికొండ వెంకటేశ్వర్లు, బండి రామయ్య, సిరివేరు సత్యనారాయణ ,తేల్ల హనుమంతరావు, తొగరు రామారావు, గరుగుల జానకి ప్రసాద్, కాశీనా యమలయ్య, నీలం మంగయ్య, పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

### – నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

**ఏన్కూరు, ఆగస్టు 20(మనం న్యూస్):** దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలో వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశంలో సాంకేతిక విప్లవాన్ని తెచ్చిన మహనీయుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కార్యకర్తలు అందరి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు స్వర్ణ నరేందర్, ఏ బ్లాక్ అధ్యక్షులు వేముల కృష్ణ ప్రసాద్, మహిళా అధ్యక్షురాలు కొప్పుల ప్రభావతి రెడ్డి, నాయకులు స్వర్ణ ప్రహ్లాదరావు, ముక్తి వెంకటేశ్వర్లు, గిద్దగిరి సత్యనారాయణ, బండ్ల విజయ కుమారి, గుర్రం రవి, మాలోతు నరసింహారావు, శేషయ్య, కిషన్, పంతగాని నరేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు,



## ఘనంగా ఎమ్మెల్యే రెడ్యానాయక్ జన్మదిన వేడుకలు..

**దంతాలపల్లి, ఆగస్టు 20 (మనం న్యూస్):** డోర్నకల్ ఎమ్మెల్యే డి యస్ రెడ్యానాయక్ పుట్టినరోజు సందర్భంగా దంతాలపల్లి మండల బిఆర్ఎస్ శ్రేణులు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఉప సర్పంచులు, గ్రామపార్టీ అధ్యక్షులు ముఖ్యులు మండల నాయకులు,సింగిల్ విండో డైరెక్టర్లు రైతు సమన్వయ సమితి గ్రామ కోఆర్డినేటర్ల దంతాలపల్లి మండల కేంద్రంలో కేక్ కటింగ్ చేశారు. అనంతరం రెడ్యానాయక్ స్వగృహానికి వెళ్లి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర రెడ్డి ఎంపీపీ ఉమా ,రైతు మండల కో ఆర్డినేటర్ వొలాద్రి మల్లారెడ్డి, పి ఏ సియస్ చైర్మెన్ సంపేట రాము,పార్టీ మండల అధ్యక్షుడు ధర్మారాపూ వేణు,వెంకట్ రెడ్డి, మధు రెడ్డి తదితరులు పాల్గొన్నారు





## వివాహ మహోత్సవంలో జెడ్పి వైస్ చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి

**దంతాలపల్లి, ఆగస్టు20 (మనం న్యూస్):** మహబూబాబాద్ జిల్లా ఆర్టికల్చర్ ఆఫీసర్ సూర్యనారాయణ కూతురు వివాహం ఆదివారం ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగింది. మహబూబాద్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై నూతన వధువరులను ఆశీర్వదించినారు. ఆయన వెంట పలువురు నాయకులు పాల్గొన్నారు



## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**గార్ల, ఆగస్టు 20(మనం న్యూస్):** భారతరత్న మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు గార్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు తాళ్లపల్లి కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారంనాడు స్థానిక సీతంపేట రోడ్డులో గల రాజీవ్ గాంధీ విగ్రహంకు ఓబీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎడ్ల అప్పయ్య గార్ల మండల జడ్పిటిసి జాటోత్ ఝాన్సీ లక్ష్మీ జాతీయ శ్రీ శక్తి అవార్డు గ్రహీత శంషాద్ బేగం సీతంపేట ఎంపీటీసీ సభ్యురాలు గుండెబోయిన నాగమణిలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత ప్రధాని రాజీవ్ గాంధీ భారతదేశాన్ని అత్యాధునికరించడంలో టెక్నాలజీని అందుబాటులోకి తెచ్చి దేశాన్ని కంప్యూటర్ యుగంలో ముందుకు నడిపించారన్నారు. అనేక సంస్కరణలు తీసుకొచ్చి బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరిగేలా చూశారని ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చి భారతదేశంను అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలబెట్టారని కొనియాడారు. ఈ జయంతి వేడుకలు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోలంపల్లి బిక్షపతి, బాపనపల్లి సుందర్, కోల కుమార్ గౌడ్, భానోత్ హతిరామ్, సో సోషల్ మీడియా కన్వీనర్ గుడిచుట్టు నవీన్ పృధ్వీ నాయక్ , తోకల బిక్షం, రవి టాగూర్, సుమన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## అధ్యాపకుల సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా మర్సకట్ల అనిల్ కుమార్ నియామకం

**తొర్రూరు, ఆగస్టు 20 (మనం న్యూస్):** తెలంగాణ ప్రభుత్వ అధ్యాపకుల సంఘం (తెలంగాణ గవర్నమెంట్ లెక్చరర్స్ అసోసియేషన్) రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా మర్సకట్ల అనిల్ కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గాదె వెంకన్న, ప్రధాన కార్యదర్శి యార కుమార్ లు నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఆదివారం నాడు తొర్రూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన సంఘం సమావేశంలో అనిల్ కుమార్ ను రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘ బాధ్యులు కూన సతీష్,అనుమాల సుధాకర్ మరియు లడే మహేందర్ తదితరులతో కలిసి మర్సకట్ల అనిల్ కుమార్ గారిని ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

# ట్రస్మా జిల్లా అధ్యక్షునిగా జయప్రకాష్

**తొర్రూరు, ఆగస్టు 20(మనం న్యూస్) :** తెలంగాణ స్కూల్ రికగ్నైజ్డ్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) జిల్లా నూతన కమిటీ ఎన్నిక ఆదివారం డివిజన్ కేంద్రంలోని సిద్ధార్థ హై స్కూల్లో నిర్వహించారు. 2023–25 సంవత్సరాలకు గాను నూతన జిల్లా అధ్యక్షునిగా ముత్తినేని జయప్రకాష్ ( సిద్ధార్థ హై స్కూల్, తొర్రూరు), ప్రధాన కార్యదర్శిగా చిర్రా యాకాంతం గౌడ్( వివేకవర్ధిని పాఠశాల, కేసముద్రం), కోశాధికారిగా వక్కంతుల అప్పారావు ( బ్రిలియంట్ స్కూల్, డోర్నకల్), చీఫ్ అడ్వైజర్ గా కుడుముల శంబారెడ్డి( దంతాలపల్లి), సలహాదారుగా అనుమాండ్ల దేవేందర్ రెడ్డి ( లిటిల్ ఫ్లవర్ హై స్కూల్, తొర్రూరు), కార్యనిర్వాహక కార్యదర్శిగా కె. శ్రీధర్ రెడ్డి ( భారతి విద్యా మందిర్) లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఎన్నికల కన్వీనర్ గా ట్రస్మా రాష్ట్ర సలహాదారు కొమ్మినేని భూపాల్ రావు, పరిశీలకులుగా మాజీ అధ్యక్షులు శంబారెడ్డి, ఆరుద్ర పరమాత్మా చారి, చంద్రదేవ్, రాధాకృష్ణ లు వ్యవహరించారు.ఈ సందర్భంగా భూపాల్ రావు మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకునే విద్యావిధాన నిర్ణయాల్లో ట్రస్మాకు భాగస్వామ్యం కల్పించాలన్నారు.రాష్ట్రంలో 55నుంచి 60శాతం విద్యార్థులు ప్రైవేట్ స్కూళ్లలోనే విద్యనభ్యసిస్తున్నారని, ప్రభుత్వం తీసుకునే విద్యాభివృద్ధి నిర్ణయాల్లో ట్రస్మాకు అవకాశం కల్పించాలని కోరారు. కరోనా మూలంగా 1,500 పాఠశాలలు మూతబడ్డాయని, ప్రస్తుతం రాష్ట్రంలో ట్రస్మా ఆధ్వర్యంలో 10 వేల పాఠశాలల్లో 35 లక్షల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నట్లు పేర్కొన్నారు. నూతన జిల్లా అధ్యక్షుడు జయప్రకాష్ మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో ప్రైవేటుపాఠశాలలు ముందు వరసలో ఉన్నాయని తెలిపారు. ప్రైవేటు పాఠశాలల నిర్వాహకులు అనేక ఇబ్బందులు పడుతూ విద్యా రంగ ప్రతిష్టను పెంచడానికి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రైవేటు పాఠశాలల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని, నియామకానికి సహకరించిన రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.




# మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం

### మాజీ పిఏసిఎస్ చైర్మన్ కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి

**తొర్రూరు, ఆగస్టు 20 (మనం న్యూస్):** మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయమని తొర్రూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మాజీ చైర్మన్ కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఆదివారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చినప్పటి నుండి నెహ్రూ ఇందిరాగాంధీ రాజీవ్ గాంధీ ప్రధానమంత్రులుగా చేసిన సేవలు చిరస్మరణీయమని భారతదేశం కోసం త్యాగం చేస్తున్న కుటుంబం ఇందిరాగాంధీ కుటుంబం అని కొనియాడారు. దేశానికి స్వాతంత్రం తెచ్చింది కాంగ్రెస్ పార్టీనే అని.. తెలంగాణ ఇచ్చింది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమేనని తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉండాలని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం హామీలు ఇస్తే నెరవేర్చే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. తెలంగాణ ఉద్యమం 60 సంవత్సరాలుగా కొనసాగుతున్న ఏ ప్రభుత్వాలు తెలంగాణ ఇవ్వాలని ఆలోచన లేదని తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని అన్నారు. రాజీవ్ గాంధీ ఆశయాల బాటలో నడిచి సోనియా గాంధీ భారతదేశానికే కాకుండా తెలంగాణ రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి పథంలో ముందుకు నడిపారని ప్రజలంతా కల్లబొల్లి మాటలు చెప్పే పార్టీలను నమ్మకుండా కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జక్కుల రామిరెడ్డి, జిల్లా నాయకులు చిత్తలూరు శ్రీనివాస్ గౌడ్, మేకల కుమార్ కాందాడి అశోక్ రెడ్డి, కాందాడి అచ్చిరెడ్డి, తూనం శ్రావణ్ ,దీకొండ మధు, సుంచు సంతోష్ మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు పింగిలి ఉష, మండల అధ్యక్షురాలు బూర్గుల ప్రశాంతి, ఎన్ ఎస్ యూ ఐ నియోజకవర్గం నాయకులు బసన పోయిన రాజేష్ యాదవ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, , అభిరామ్, ఎడ్ల వెంకటరెడ్డి, చింటూ, రాయపల్లి రాజు, జలగం రామ్మూర్తి గౌడ్, కల్లూరి కుషాల్, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## రాజోలులో రాజీవ్ గాంధీ జయంతి

**కురవి, ఆగస్టు 20 (మనం న్యూస్) :** మండలంలోని రాజోలు గ్రామం లో రాజీవ్ గాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా నిర్మించిన జెండా గద్దెపై పార్టీ పతాక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.. అనంతరం నూతన గ్రామ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక చేసి కమిటీ ప్రకటించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల అధ్యక్షుడు అంబటి వీరభద్రమ్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ చేపట్టిన పరిపాలన సంస్కరణలు, గ్రామ స్వరాజ్యం కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన పరిపాలన సంస్కరణలు వివరించారు..రాజోలు నూతన గ్రామ కమిటీ..అధ్యక్షులుగా.. బందెల సంజీవ రెడ్డి, ఉపాధ్యక్షులుగా కోలిషెట్టి రాములు, ప్రధాన కార్యదర్శిగా కొక్కు దయాకర్, కార్యదర్శులుగా పాశం రాంరెడ్డి, గండు కృష, కోశాధికారిగా గుంటుక అశోక్, కార్య వర్గ సభ్యులుగా బసన బోయిన వర్ధయ్య, మేకల వెంకటయ్య, ఏళ్ల బోయిన వర్ధయ్య, గడ్డం వర్ధయ్య, కల్ల వీరా రెడ్డి, చిలివేరు రమేష్, కొండ వెంకన్న, బుర్ర సత్యం, ఆరుద్ర నర్సింహా చారి ఎన్నికయ్యారు. మహిళా అధ్యక్షురాలుగా కురుమ గోపమ్మ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా కొక్కు వెంకటేష్, ఎన్.ఎస్.యు.ఐ అధ్యక్షుడుగా కుర్రి మహేష్, బీసీ సెల్.. అధ్యక్షుడుగా కేదాసు వెంకటప్రసాద్, కిసాన్ సెల్ అధ్యక్షుడుగా సూరం మల్లారెడ్డి, ఐ ఎన్ టి యు సి అధ్యక్షుడుగా అంబటి గోవర్ధన్‌గా, ఎస్సీ సెల్ అధ్యక్షుడుగా నల్ల రాజు, ఎస్టీ సెల్ అధ్యక్షుడుగా గుగులోత్ దినేష్, మైనార్టీ సెల్ అధ్యక్షుడుగా ఎస్. కే. సోందు పాషాగా, ఫిషర్ మెన్ అధ్యక్షుడుగా గుంటుక వెంకటేశం, సోషల్ మీడియా ఇంఛార్జిగా కొక్కు వరుణ్ ......లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, ఈ మేరకు మండల అధ్యక్షుడు నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బండి శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు అంబటి వెంకట నారాయణ, మండల ప్రధాన కార్యదర్శి కురుమ దామోదర్, సీనియర్ నాయకులు కేదాసు వెంకట ప్రసాద్, సూరం మల్లారెడ్డి, అంబటి గోవర్ధన్, కొలిషెట్టి రాములు, యూత్ కాంగ్రెస్ నాయకులు కొక్కు వెంకటేష్, గుంటుక అశోక్ లు పాల్గొన్నారు..

